

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

06 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


### మిలాద్-ఉన్-నబీ

## శుభాకాంక్షలు తెలిపిన ఆదాల



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

శత్రువులను సైతం క్షమించాలని, ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సహనం కలిగి ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధించిన బోధనలు సదా అనుసరణీయమని నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించి ముస్లిం సోదరులందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాలను ముస్లిం సోదరులు నెల్లూరులోని ఆయన కార్యాలయంలో వారి సంప్రదాయ ప్రకారం శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆయనకు వారి కుటుంబ సభ్యులకు అలాహే ఆశీస్సులు ఉండాలని ముస్లిం సోదరలు ఆకాంక్షించి మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ కరీం, షేక్ మొయినుద్దీన్, షేక్ అల్లాబక్షు, షేక్ షబ్బీర్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నాని, ముత్తంగి రామయ్య పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది

# ఆంధ్రప్రదేశ్



కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి - ఉలవపాళ్ళ వినాయకుడుని దర్శించుకున్న ఎమ్మెల్యే

దగదర్తి, మేజర్‌న్యూస్ :

రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నాయకుల కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామంలోని ప్రతిష్ఠిత గణనాధుడిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి దర్శించుకున్నారు. వినాయక ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉలవపాళ్ల గ్రామ అభివృద్ధికి ఇప్పటికే 25 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామన్న చెరువు సమస్యలను పరిష్కరించేందుకు 63 కోట్ల రూపాయల ఎస్టిమేట్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. త్వరలోనే ఎంఎస్ఎంఈ పార్క్ కోసం 24 ఎకరాల భూమిని తీసుకొని, గ్రామ ప్రజలకు తగిన పరిహారం చెల్లించి పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు

-మిగతా 2లో

### సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు

## చిరస్మరణీయం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ సేవలు చిరస్మరణీయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని విపిఆర్ నివాసంలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకున్నారు. విశిష్ట తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడిగా భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఆయన చేసిన బోధనలు, విద్యారంగంలో ఆయన చేసిన కృషి, వినయంతో కూడిన స్వభావం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూటమిలో వెనుకబడ్డ భాజపా.. జనసేన !

- అధికార దర్పణంతో తెదేపా
- బీజేపీ, జనసేనలకు అధికారుల నుంచి స్పందన కరవు

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

2024లో జరిగిన లోకసభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా.. ఎంతో సమన్వయంతో దూకుడుగా ఎన్నికల్లో ప్రచారం నుంచి ప్రజలను తమవైపు తిప్పుకోవడంలో సఫలీకృతమైన ఎన్డీయే కూటమి అధికారం తర్వాత.. ఏడాది పాలన పూర్తి చేసుకుంది. అయినప్పటికీ ఆ అధికార దర్పణాన్ని

-మిగతా 2లో

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

13 పూర్వపు జిల్లాల నుంచి 16 మంది ఉపాధ్యాయులను సత్కరించి మొమెంటోలు అందజేత



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్రంలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, మొమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థకు గురువులకు వైయస్ కుటుంబం ఎంతో విలువ, ప్రాధాన్యత ఇచ్చినది అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందులలో తన గురువు అయిన వెంకటప్పయ్య పేరు మీద వెంకటప్ప మెమోరియల్ స్కూల్ ను ప్రారంభించి పేద విద్యార్థులందరికీ కార్పొరేట్ విద్యను అందిస్తున్నారు. అదే ఆశయంతో కొనసాగింపుగా వైఎస్ భారతమ్మ వెంకటప్ప మెమోరియల్ స్కూల్ బాధ్యతలను చేపట్టి ఇప్పటికీ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇలా తన గురువు పేరు మీద సేవాభావంతో ఒక స్కూల్ ను ప్రారంభించి నిర్వహించడం దేశంలో మరెక్కడ ఉండి ఉండకపోవచ్చున్నారు. అలానే ఫీజు రియంబర్స్మెంట్, ప్రతి జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం లాంటి నిర్ణయాలు విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులకు నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ వసతి దీవెన, అమ్మఒడి లాంటి పదకాలతో పాటు నాడు-నేడు ద్వారా స్కూల్లో రూపురేఖలనే

-మిగతా 2లో

# విద్యార్థినికి బలిజ సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఇబ్బందుల్లో ఉండే విద్యార్థులు, కుటుంబాలకు ఆర్థిక సాయమందిస్తున్న బలిజ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం తండ్రిని కోల్పోయిన ఓ విద్యార్థినికి 10 వేల రూపాయల ఆర్థిక సాయ మందించామని ఏపీ కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు తెలిపారు. ఉదయ గిరి మండలం బిజ్జంపల్లి సమీపంలోని లింగమనేని పల్లిలో మద్దిశెట్టి శ్రీనివాసులు ట్రిప్పర్‌డ్రైవర్‌గా ఉంటూ హైవే పనుల్లో ప్రమాదశాత్తు విద్యుత్ వైరు తగిలి మృతి చెందాడు. ఆయనకు



ముగ్గురు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె ప్రవళిక ద్వితీయ బిటెక్, రెండవ కుమార్తె పల్లవి ప్రథమ డిగ్రీ, చిన్న కుమార్తె ద్వితీయ ఇంటర్ చదువుతున్నారు. వారు ఆర్థికంగా ఇబ్బంది పడు తుండగా బలిజ సేవా ఫౌండేషన్ గుర్తించి తమవంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సాయమందించారు.

కార్యక్రమంలో బిఎస్ఎఫ్ సభ్యులు శిరిగే కొండయ్య, అన్నంగి ప్రసాద్, గాండ్ల బాలవెంగయ్య, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, ఉదయగిరి నియోజకవర్గ బలిజ సేవా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు దోర్నాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. వారికి ఆకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమిలో వెనుకబడ్డ భాజపా.. జనసేన !



*(మొదటి పేజీ తరువాయి)*

హుందాగా పొందడంలో భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలు వెనుకబడ్డాయని ఆయా పార్టీల కార్యకర్తల గణం నిరాశకు గురవుతోంది. రాష్ట్రస్థాయిలో, కేంద్రస్థాయిలో ఉన్నత నాయకుల్లో ఉన్న సమన్వయం, అధికార హోదా కిందిస్థాయిలో సమన్వయం లేకపోవడం తో భాజపా, జనసేన కార్యకర్తల్లో అధికారంలో ఉన్నా.. లేనట్లేనన్న భావన కలుగుతోంది. స్వతహాగా భాజపా, జనసేన కార్యకర్తల్లో అభిమా నం ఉన్నప్పటికీ, జిల్లాస్థాయిలోని నాయకులు అధికారుల వద్దకు చొచ్చుకుపోయే చొరవ, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తీసుకోవాల్సిన శ్రద్ధ, కార్యకర్తలను ఆదుకోవడంలో వైఫల్యం చెందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాది పాలన ఉత్సవాలు చేసుకున్నప్పటికీ.. భాజపా, జనసేన కార్యకర్తల్లో ఆర్థికపరమైన సంక్షోభాలతో ఏమైనా సంఘటనలు జరిగితే తమకు ఆదు కునేవారు ఎవరన్న ఆవేదన కిందిస్థాయిలో కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను సైతం పెట్టించుకోలేని పరిస్థితి ఈ జిల్లాలో నెలకొంది. పలుమార్లు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జిల్లా అధికార గణానికి విన్నవించినప్పటికీ, అటు జనసేన పవన్‌కళ్యాణ్, ఇటు ప్రధాని మంత్రి మోడీ ఫోటోలను పెట్టించలేని పరిస్థితి నెలకొనడంతో కార్యకర్తల్లో సైతం అధికార కూటమిలో తాము ఉన్నామా.. లేదా.. అని సందేహం, అసహనం వ్యక్తం చేస్తు న్నారు. జిల్లాలో జరుగుతున్న మైనింగ్ మాఫియా గొడవల్లో ఇటీవల జరిగిన రౌడీల హల్‌చల్ విషయంలో అధికార కూటమిలో ఉన్న భాజపా, జనసేన మౌనం వహించడం కూడా ప్రజల్లో, కార్యకర్తల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. అధికారుల వద్దకు చొరవగా వెళ్లి అధికార కూటమి యొక్క పనులు చేయించుకునే విషయంలో భాజపా, జనసేన నాయకులు విఫలమయ్యారన్న విమర్శ లు వినిపిస్తున్నాయి. అధికార కూటమిలో భాగ స్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. కార్యకర్త లకు సంబంధించిన, పార్టీకి సంబంధించిన విషయాల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి.. వారి యొక్క పరపతితో అధికారుల వద్దకు వెళ్తున్నారే కానీ, స్వతహాగా అధికార ప్రయోజనాన్ని ఆస్వాదించలేని స్థితిలో ఉన్నారన్న విమర్శలు కార్యకర్తల్లో కనిపిస్తోంది. ఈ జిల్లాలో క్యాడర్ పరంగా భాజపా, జనసేనలకు బలమైన కార్యకర్తల గణం ఉన్నప్పటికీ అధికార పక్షంలో ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నామన్న భావన.. అధికారులు పట్టించుకోలేదన్న ఆవేదన.. కార్య కర్తల్లో నెలకొంది. రాష్ట్రస్థాయిలో మాత్రమే ఎన్డీయే కూటమి నాయకులు సమన్వయం ఉన్నా రని, వారే రాష్ట్రస్థాయిలో అధికార హోదా అనుభవిస్తున్నారని, కిందిస్థాయిలో అలాంటి అధికార దర్పణం ఉపయోగించుకుని ప్రజలకు దగ్గర అవడంలో భాజపా, జనసేన నాయకులు వెనుకబడినట్లు ఆయా పార్టీల నాయకులే అసహ నం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లాస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల్లో తమ నాయకుల ఫోటోలు ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వ హయాంలోని ఫోటోలనే కొనసాగిస్తుండటం, ఏడాది పాలన చేసుకున్నప్పటికీ ఉపయోగం లేదన్న ఆవేదనను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో కూటమిలో ఉన్న తమను కూడా భాగస్వాములు చేయాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చూడాలని.. ఈ రెండు పార్టీల కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

# అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది ఆంధ్రప్రదేశ్

*(మొదటి పేజీ తరువాయి)*

హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గానికి రామాయపట్నం పోర్టు, దామవరం ఎయిర్‌పోర్టు, జువ్వలదిన్నె హార్బర్, బిపిసిఎల్ ఇండస్ట్రీ, ఇండో సోలార్ ప్రాజెక్ట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలకు దారితీస్తాయని చెప్పారు. మిత్రుడు బత్తల వెంకట తేజ ఆధ్వర్యంలో గ్రామ యువత, కమిటీలు కలిసి ఎంతో అద్భుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారని ప్రశంసించారు. గ్రామ యువకులు తమ కష్టాన్ని, సమ యాన్ని వెచ్చించి ప్రజలందరికీ ఆనందం పంచే కార్యక్రమాలు అందిం చారని, ఇది పల్లెల్లో సాంస్కృతిక వాతావరణానికి ఒక ఉదాహరణగా నిలు స్తుందని తెలిపారు. ఉలవపాళ్ల గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, ఇక్కడ వినాయకుని విగ్రహాన్ని బయట నుంచి రప్పించాల్సిన అవసరం లేకుండా స్వయంగా గ్రామంలోనే ప్రతిష్ఠితమైన గణనాధుడు ఎప్పటికీ ఊరిని కాపాడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అందుకే ఈ గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉంటుందని, ఇక్కడి పిల్లలు ఉన్నత విద్యను పొంది ఉద్యోగాల్లో, ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగంలో ముందంజలో ఉన్నారన్నారు. గణనాధుడి రూపకల్పనలోని ప్రత్యేకతను ఎమ్మెల్యే వివరిస్తూ, మనిషికి లభించిన మానవ జన్మ గొప్పదని, ఆ జన్మలో సనాతన ధర్మాన్ని ఆచరించడం ద్వారా సమా



జంలో సత్సంగతులు పెంపొందుతాయని చెప్పారు. వినాయకుని రూపంలో ఉన్న లక్షణాలను మనం అలవరచుకోవడం వల్ల జీవితం సాఫల్యవంతం అవుతుందని, ప్రతి సంవత్సరం వినాయక చవితి మనకు ఆ బోధనే చేస్తుం దన్నారు. ప్రజలు ఎప్పుడూ తనపై చూపుతున్న అభిమానాన్ని గుర్తుంచుకుం టానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, టిడిపి దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంత రావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జలదంకి శ్రీహరి నాయుడు, దగదర్తి మండల జనసేన ఎఅధ్యక్షులు వెంకట్ యాదవ్, స్థానిక నాయకులు బత్తల వెంకటతేజ, పోలిశెట్టి శ్రీనివాసులు, పొట్టేళ్ల శ్రీనివాసు లు, సాల్మాన్, చల్లా రాంబాబు, కప్పల సుబ్బయ్య, కప్పల మనోజ్, మామిడాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



నెల్లూరు, మేజర్‌న్యూస్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయ మన్నారు. ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలందిస్తూనే దేశ సమగ్రతకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం భారతీయ విద్య, భారతీయ తత్వశాస్త్రాన్ని సుసంపన్నం చేయడానికి అంకితం చేశారని చెప్పారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



*(మొదటి పేజీ తరువాయి)*

మార్పి భారతదేశంలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థకు ఆంధ్రప్రదేశ్‌ను దిక్సూచిగా తయారు చేశారు. జగనన్న విద్యా కానుక ద్వారా పిల్లలంద రికీ కార్పొరేట్ విద్యార్థులతో సమానంగా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడంతోపాటు జగనన్న గోరుముద్ద ద్వారా చక్కని పౌష్టికాహారంతో మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభించడం.. ఇలా అనేక సంస్కరణలతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేశారు. అలానే ఉపాధ్యాయులకు మొట్టమొదటి క్యాబినెట్‌లోనే 27శాతం ఐఆర్ ఇవ్వడం మొదటి నెల నుంచే ఇంప్లి మెంట్ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి మాత్రమే చెందుతుందని చెప్పా రు. అలానే కేవలం ఐదు సంవత్సరాల లోనే 12 డిఏలు ఇచ్చిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే చెందుతుంది. ఐదు సంవత్స రాలలో సుమారు 25 వేల మందికి ప్రమోషన్లు కల్పించిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా పూర్తి జీతాలను చెల్లించడంతో విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులకు గౌర వాన్ని తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలత రెడ్డి పలువురు ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీతలు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన 16 మందిని పెద్దలందరూ గౌరవంగా సత్కరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయిని మణికి అభినందనల పరంపర

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయినిగా ఎంపికై శుక్రవారం అవా ర్డు అందుకున్న కరటం పాడు జెడ్పి హైస్కూల్ ఎస్ఏ (బయాలజీ) పి.మణిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికా



రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభి నందనలతో ముంచెత్తారు. ఆమె మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల రెడ్డి, ఎంఈవోలు అనంతలక్ష్మి, చలపతి, వెంగంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరుల చేతులమీదుగా అవార్డును స్వీకరించారు. వారంతా మణిని అభినందించారు.

ఏపి కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లం పాటి సురేంద్రరెడ్డి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనీల్ కుమార్, యుటిఎఫ్ నాయకుడు పార్లపల్లి సుధాకరరావు, బిటిఏ నాయ కుడు రొట్టే వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు, మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణు గోపాల్‌నాయుడు, కరటంపాడు హైస్కూల్ హెడ్మాస్టర్ ఇ.మాలకొండ రావు, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్ఆర్‌పల్లి ఉన్నతపాఠశాల ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మ కూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, శ్రీరామా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి గవిని సత్యంబాబు, ఏపికాట్వా ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు కె.పెంచలయ్య, ఉచా చలపతి, శ్రీనివాసులు, పార్లపల్లి నాగేశ్వరి, కరటంపాడు మాజీ సర్పంచ్ పఠాన్‌సబ్జాన్‌ఖాన్, తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు దావా పెంచలరావు, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మణిని అభినందించారు.

# ఘనంగా నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో టీచర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే.. తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా.. మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు. గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దుతున్న గురువులను గౌరవించేందుకే మనం ఏటా ఉపాధ్యాయుల దినోత్సవం (టీచర్స్ డే) జరుపుకోవడం జరుగుతుందని ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, భారత రాష్ట్రపతిగా అత్యున్నత స్థానానికి చేరుకున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. విద్యాబుద్ధులు నేర్పించే గురువులను సత్కరిస్తూ వారి పట్ల గౌరవాన్ని చాటుతాం అంటూ ఉత్సాహంతో మండలంలోని టీచర్లు ప్రధానోపాధ్యాయులు ఐకమత్యంతో కలిసి జరుపుకుంటున్న పండగే ఉపాధ్యాయ దినోత్సవం..

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపు కుంటారనే విషయం తెలిసిందే. మన భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే.. మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా.. మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు. ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నాం. ఏ చిన్న సందర్భం వచ్చినా.. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్టేటస్‌లు పెడుతున్నాం. ఇదే క్రమంలో టీచర్స్ డే రోజు మండలంలోని కొంతమంది టీచర్లను ప్రధానోపాధ్యాయులను బెస్ట్ టీచర్స్‌గా ఎంపిక చేయడం వారిని ఘనంగా సత్కరించి నేటి తరానికి సమన్వయ స్ఫూర్తినిస్తూ బెస్ట్ అవార్డు గ్రహీతలను ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం, సుప్రియ ఆధ్వర్యంలో సన్మానించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎంఈఓలు ఎం.జ్యోతి డి.సాయి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంఈవోలు మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5న అందరూ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వి.రుక్మిణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గోళ్ల హరికృష్ణ,పి వెంకటేశ్వర్లు, షేక్.జిలాని బాష, చిన్నాబత్తిన శివకుమార్, డి.రఘునందన్, ఎం.రాజేష్, పి.రాము, వీ.రజిని కుమారి, గోళ్ల.వెంకట రాజా మరియు సిఆర్ఎంటి రఫీలను మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంకు మండలంలోని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది వారి బంధుమిత్రులు పాల్గొన్నారు

# అప్స ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ నగర్ నందు గల జీఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ పలువురు ప్రముఖులతోపాటు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్స నాయకులు వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు దేశానికి మార్గదర్శకులన్నారు. నవ సమాజ నిర్మాణంలో గురువులు కీలక పాత్ర పోషిస్తారని తెలియజేశారు. దేశ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా.. ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామమోహన్‌రావుకి అవార్డు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ప్రజాప్రతినిధుల చేత ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రతిభా అవార్డును నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామ నివాసి అయిన బట్టేపాటి రామ మోహన్‌రావు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మనుబోలు మండలం గురివింద పూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న బట్టేపాటి రామ మోహన్ రావు ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి యొక్క భవిష్యత్తుకు పునాదులు వేయడం జరిగిందని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా సౌత్‌మోపూర్‌లోని గ్రామస్తులు, మిత్రులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.

## అంగన్‌వాడి సహాయకురాలు పోస్టులకు ఇంటర్వ్యూలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా వున్న 25 అంగన్‌వాడి సహాయకురాలు పోస్టులకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం నెల్లూరు అర్బన్ సీడీపీఓ టి.అరుణ మాట్లాడుతూ.. 12.09.2025 తేదిన ఉదయం 10 గంటలకు నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే దరఖాస్తు చేసుకున్న వారు 12వ తేది ఉదయం 08:30 గంటలకు సర్టిఫికెట్లు, కాల్ లెటర్‌తో హాజరు కావాలని తెలియజేశారు.

## పట్టణ ఆర్యవైశ్య జాయింట్ సెక్రెటరీకి శుభాకాంక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఆర్యవైశ్య పట్టణ జాయింట్ సెక్రెటరీ దాదంశెట్టి వంశీకి ఆర్యవైశ్య ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కావలి ఆర్యవైశ్య పట్టణ యువకుడు ఉత్సాహవంతుడైన వంశీ ఆర్యవైశ్యుల పట్ల తలలో నాలుక లాగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా ఉన్నారు. ఆర్యవైశ్యులకె కాకుండా ఇతరులు కూడా తనకు ఏదైనా ఒక పని చెప్పినప్పుడు అది మంచా చెడ్డ ఏదైనాప్పటికీ చిన్న పెద్ద అనేది కాకుండా మంచి మనసుతో అందరికీ సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న గాదంశెట్టి వంశీకి కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు తట్టివర్తి రమేష్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మంచిగా అందరి మన్ననలు పొందుతూ.. మంచి వ్యక్తి యువ నాయకుడు గాదంశెట్టి వంశీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూనిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## ఘనంగా దేవకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగరంలోని ఆయన ఇంటి దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి నారు కేక్‌ని కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి జయప్రదం చేయడం జరిగింది.

# 9న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ ముత్యాల నాగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. ధాన్యానికి మద్దతు ధర కోసం, కొనుగోలు కేంద్రాల కోసం ఈనెల 9వ తేదీ విఆర్సి గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు జరుగుతున్న ప్రదర్శన ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని, ఈనెల 12వ తేదీ నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం నందు జరుగుతున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభను మండలం నుంచి సభ్యులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, ముత్యాల నాగయ్య, జి సుధీర్ ఎడవల్లి రమణయ్య, జానా లక్ష్మీ ప్రసాద్ పర్చూరు ప్రభాకర్, ఫాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, అచ్చి అనంతయ్య, శ్రీపతి దయాకర్, గుంటి నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రో కబడ్డీ రెఫరల్‌గా కలిగిరి వాసికి సత్కారం



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ వాసి అయిన మహేష్ బాబు (బాబీ) అనే వ్యక్తి ఆంధ్ర ప్రో కబడ్డీ రెఫరల్‌గా ఎన్నికైన సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడం వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో మహేష్‌కి చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ ఉమా శంకర్ విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, క్రీడల్లో రాణించి అగ్రస్థానంలో నిలిచిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని వారు అభిప్రాయ పడ్డారు. మన కలిగిరి వ్యక్తి ఇలా క్రీడల్లో ప్రతిభ కనబరిచి మంచి స్థానాన్ని అధిరోహించినందుకు, మదర్ తెరెసా మిరాకిల్ ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ శ్యాంసన్, ఈశ్వర్, సభ్యులు మహేష్, రాము, నాగరాజు, మోజెష్, సన్నీ, చిన్న, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్‌లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తమకు చదువునేర్పే అధ్యాపకులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, దానిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా.. వారందరినీ తయారు చేసే వృత్తి అధ్యాపక వృత్తి అని తెలిపారు. గురువులు లేని జీవితం ఊహించలేనిది, వారి ప్రభావం అనునిత్యం సమాజంపై కనిపిస్తూనే ఉంటుందన్నారు. వారు వెలిగించిన జ్ఞానం అనే దీపం ఎప్పుడూ దారి చూపుతూనే ఉంటుందని తెలిపారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ ఎం.సుధాకర్ రెడ్డి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ అన్నం సుబ్బారావు, జీఎన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ సీహెచ్ కృష్ణ, ఎ.చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విశ్వశాంతి, సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్న, పెద్ద మసీదులతోపాటు ఖాదరీయా ఆస్థానాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టి భారీ కేక్ కట్ చేశారు. ప్రవక్త చిహ్నాలను ప్రదర్శించడంతోపాటు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మత పెద్దలు ఖురాన్ సందేశం ఇచ్చారు. మహమ్మద్ ప్రవక్త సర్వమానవాళికి ఆదర్శంగా నిలిచారని, ప్రవక్త బోధనల సారాంశాన్ని ప్రతిఒక్కరు గ్రహించాలని సూచించారు. అనంతరం భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతియుత ర్యాలీ చేపట్టారు. పలుచోట్ల భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్గాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఐక్యతగా కలిసి ర్యాలీ నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో మతసామరస్యానికి నిదర్శనంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరుల అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అనంతరం మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త జననం మానవాళికి మార్గదర్శకం అని తెలిపారు ఆయన జీవితమే త్యాగం, క్రమశిక్షణ, శాంతి, సహనం పాఠాలను అందరికీ బోధించారని తెలిపారు. అదేవిధంగా భారతదేశం హిందూ, ముస్లిం, క్రిస్టియన్, అన్ని మతాలు కలిసికట్టుగా జీవించే దేశం అన్నారు. కావలి పట్టణ ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం సర్వమత సామరస్యానికి ప్రతికని తెలిపారు. సమాజంలో ఐక్యతను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, స్థానిక ప్రజలు, హిందూ సోదరులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నారాయణలో.. గురుపూజోత్సవ వేడుకలు




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని హరినాధపురం నారాయణ జూనియర్ కళాశాలలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో, సమాజ నిర్మాణంలో గురువులది గొప్ప పాత్ర అని వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశానికి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున గురుపూజోత్సవాన్ని జరుపుకుంటామని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాలకు చెందిన ఏజిఎంలు, డీజీఎంలు, ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువకున్ని కాపాడిన మెరైన్ పోలీసులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తుమ్మలపెంట సముద్రం నందు శుక్రవారం కావలి ముసునూరు గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు సరదాగా సముద్ర స్థానానికి వెళ్లడం జరిగింది. సముద్రం స్థానం చేస్తున్నప్పుడు ఒక్కసారిగా పెద్ద ఎత్తున సముద్రంలో అలలు రావడంతో యువకులు ఇద్దరు అలల్ల తాకిడికి సముద్రం మునిగిపోయారు. ఈ విషయాన్ని గమనించిన మెరైన్ ఎస్ఐ జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ బాలసుబ్రహ్మణ్యం మత్స్యకారులు చిన్న స్వామి ఇద్దరు కలిసి ఆ యువకుల్ని ఇద్దరిని సరైన సమయంలో వెళ్లి ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడారు. ఇద్దరు యువకులు పి.దివాకర్, పి.కిషోర్ వీరు కావలి ముసునూరుకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.

# పౌరసరపరారా శాఖ రిక్త హస్తం.. కౌలు రైతులకు కన్నీరు

**బీజేపీ నేత మిడతల రమేష్ ఆవేదన**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పౌరసరఫరాల శాఖ రైతులకు రిక్త హస్తం చూపుతోందని ఇలాంటి పరిస్థితులు పునరావృతం అవుతూ ఉంటే కౌలు రైతులకు కన్నీరు మిగలడమే కాకుండా పచ్చని పొలాలు బీడు భూములుగా మారుతాయని బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పొదలకూరు బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు, కౌలు రైతులు, మధ్య తరగతి ప్రజల కష్టాలపై బిజెపి కార్యకర్తలు నిరంతరం స్పందిస్తూ ఉండాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో రైతులకు పౌరసరఫరాల శాఖ సహకారం లభించక పోవడంతో కేఎన్ఎం రకం ధాన్యాన్ని పుట్టి కేవలం రూ.16వేలకు, పది పది (1010) రకం రూ.15వేల తెగనమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 30వేల మంది కౌలు రైతులు ఎకరాకి రూ.7వేల నుండి రూ.10వేల రూపాయలు నష్టపోయారని చెప్పారు. ఇలాంటి నష్టాలే పునరావృతం అవుతూ ఉంటే పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారడం ఖాయమన్నారు. అధికారులలో మేధావి వర్గం నెల్లూరు జిల్లా రైతాంగ సమస్యల పరిష్కారంపై అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయాలని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగం వల్ల పల్లె ప్రజానీకం నష్టపోకుండా బిజెపి కార్యకర్తలు నిరంతరం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు చొప్పా వెంకటేశ్వర్లు, బీజేపీ సీనియర్ నాయకులు రాచ పూటీ ధనుంజయ రావు, చింతగింజల సుబ్రహ్మణ్యం, మాముదూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చు



- 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు
- జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం.శార్వాణి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు ప్రసాదించవచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం.శార్వాణి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం వేదాయపాలెం లోని నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్ నందు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎం.శార్వాణి పాల్గొని మాట్లాడుతూ.. మరణానంతరం ఆరు గంటల లోపల వారి కళ్ళు దానం చేస్తే, ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని అన్నారు. పుట్టకతో కొందరు, ప్రమాదంలో చూపు కోల్పోయి మరికొందరు, ఎంతోమంది సమాజంలో అంధులుగా మిగిలిపోతున్నారని అన్నారు. సమయానికి కార్నియా దొరకక శాశ్వతంగా లోకాన్ని చూసే భాగ్యాన్ని కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు సహృదయంతో ముందుకు వస్తే చనిపోయినా మరో ఇద్దరికి కంటిచూపు ప్రసాదించే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం రావాలంటే నేత్రదానాన్ని ఒక కుటుంబ సాంప్రదాయంగా మార్చుకోవాలని, విద్యార్థి దశ నుంచే నేత్రదానం యొక్క ఆవశ్యకతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థతో కలిసి పీహెచ్‌పీలు నేత్రదానంపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు, నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు అవగాహన సదస్సుల ద్వారా నేత్రదానాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో పలుచోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారని, అలాంటి నేత్రదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ సభ్యులు కే.రామ రాఘవయ్య, బి.శంకర్రావు నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ పాములూరు మల్లికార్జున, ట్యూటర్స్ శిల్ప, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసాయి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక మాగుంట లేఔట్‌లోని విశ్వసాయి కళాశాల నందు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజైనా సెప్టెంబర్ 5న అందరు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన చాలామందికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా మాత్రమే తెలుసునని కానీ ఆయన మొట్టమొదట ఉపాధ్యాయుడు, విద్యావేత్త అని తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1882 సెప్టెంబర్ 5న తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని, వారి పూర్వీకులది నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి అయినందునే వారికి ఇంటి పేరు కూడా సర్వేపల్లిగా మారిందని వివరించారు. స్వాతంత్ర అనంతరం తొలి ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ నియమితులయ్యారని, 10 సంవత్సరాల ఉపరాష్ట్రపతిగా సేవలు అందించిన తర్వాత రాష్ట్రపతి పదవి వరించిందని, ఆయన 1962లో రాష్ట్రపతి పదవి చేపట్టారని ఓ ఉపాధ్యాయుడు రాష్ట్రపతి పదవిలో కూర్చోవడం ఆ వృత్తికే గర్వకారణమని అందుకే 1962 నుంచి ఆయన పుట్టిన రోజున ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని ఆయన గొప్పతనం గురించి పిల్లలకు ఈ సందర్భంగా చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా జరుపుకోవడం విశేషం పై కార్యక్రమంలో తమ గురువులుగా భావించే కళాశాల డైరెక్టర్లను పూలమాలలతో, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 32వ డివిజన్‌లో అన్నదానం కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మీలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలో వెంగళరావు నగర్, ఎన్.బి.టి కాలనీ 6వ వీధి మద్రాస బైతుల్ ఖురాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, 32వ డివిజన్ ఇన్‌చార్జ్ ముజాఫర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, 38వ డివిజన్ ఇంచార్జ్ అలిమ్, 34వ డివిజన్ ఇంచార్జ్ ఇలియాజ్, 29వ డివిజన్ నాయకులు మొహమ్మద్ జుబేర్, 32వ డివిజన్ నాయకులు మస్తాన్, యాసీన్, సమీ, షఫీ, కలీం, అయుబ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యంకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉత్తమ జిల్లా ఉపాధ్యాయులుగా వింజమూరు బీసీ కాలనీ చెందిన తాళ్లపాలెం సుబ్రహ్మణ్యం శుక్రవారం నెల్లూరులోని జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఓ ఆనంద్ జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు ముందుగా ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు సుబ్రహ్మణ్యం ప్రస్తుతం సంఘం ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పాఠశాలలో విద్యార్థులకు వినూత్నమైన పద్ధతిలో బోధన చేస్తూ పర్యావరణాన్ని పరిసరాలను ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ పాఠ్యాంశాలను బోధించేవాడు ఆయన బోధనలో విద్యార్థులు సృజనాత్మకతను బయటపడే విధంగా ఆయన తనదైనటువంటి రీతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించేవాడు. ఆయన బోధనలో విద్యార్థులు ఆసక్తికరంగా ఉండి పాఠ్యాంశాలను అర్థం చేసుకునేవారు. అందుచేత ఆయన ఎక్కడ పనిచేసిన ఉత్తమ అవార్డులను మరెన్నో పొందాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంఈవో-2 తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థికి మంచి మార్గాన్ని చూపాల్సిన గురుతర బాధ్యత గురువుపైనే ఉందని, గరువులను శిష్యులు భక్తి శ్రద్ధలతో పూజించడం భారతీయ సంప్రదాయమన్నారు. విద్యార్థులను ఉన్నతస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సీఆర్ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపాలనలో రైతులకు బోలెడు సమస్యలు : వైసీపీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలనలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. గతంలో వైసిపి పాలనలో విత్తునుండి విక్రయాలవరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతులకు ప్రయోజనం కల్పించేలా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని, నేడు రైతులు యూరియా దొరక్క, పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక నానా అవస్థలు పడుతున్నారన్నారు. రైతులు పడుతున్న అవస్థలను గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళేలా ఈనెల9వతేదీ ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వనున్నామని వారు పేర్కొన్నారు. తమ పార్టీ ఈ ప్రకటనచేయగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడులు యూరియా కొరత లేదని ప్రతిపక్షం విషప్రచారం చేస్తుందంటూ పేర్కొంటున్నారని వారు విమర్శించారు. వాస్తవవిషయాలపై వైసిపి పోరాటాలు చేస్తుండగా ఆ పోరాటాలను ప్రక్కదారిపట్టించేలా చంద్రబాబు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని కూడా వారు విమర్శించారు. రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50శాతం ప్రభుత్వ ఆధీనంలోని మార్క్‌ఫెడ్‌కు, మిగతా 50శాతం ప్రవేటుకు కేటాయిస్తారని, ఈ ఎరువులను మార్కెట్‌యార్డులు, పిఏసిఎస్‌ల ద్వారా రైతులకు పంపిణీ చేయాల్సి ఉందని, కాగా నేటి పాలకులు మార్క్‌ఫెడ్‌కు ఇవ్వాల్సిన యూరియాను తగ్గించి ప్రవేటుకు ఎందుకు కేటాయించారని వారు ప్రశ్నించారు. రైతులు




రోడ్డుపైకి రావడం అంటే రాష్ట్ర భవిష్యత్తు కూలిపోవడమేనని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. ఈనెల 9వతేదీ ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమానికి వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, అనంతసాగరం, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షులు బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, నియోజకవర్గ వైసిపి పంచాయతీరాజ్‌విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కోలాహలంగా గురుపూజోత్సవం



### 15మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయదినోత్సవం (గురుపూజోత్సవం)ను మండల విద్యాశాఖాధికారిణి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య కోలాహలంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలో 10మంది ఎస్‌జిటి ఉపాధ్యాయులను, ఐదుమంది స్కూల్ అసిస్టెంట్‌లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేసి వారిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి మెమెంటో, ప్రశంశాపత్రాలను అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పి.మణి(కరటంపాడు హైస్కూల్ ఎస్ఏ), డి.నరశింహారావు (మహిమలూరు హైస్కూల్ ఎస్ఏ), కె.రాజశేఖర్‌రెడ్డి(ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల), పి.నాగరాజారావు (పేరారెడ్డిపల్లిహైస్కూల్), ఎండి మొహ్మద్ (ఎస్ఏ), బి.సుధాకర్ (బి.చిరువెళ్ళ), షేక్ జావీద్‌మహిద (మహిమలూరు), పి.కొండారెడ్డి (కరటంపాడు), పి.అనీల్ (కనుపూరుపల్లి), ఎం.గంగాధరం (ఆత్మకూరు వెస్ట్), ఎస్.రామకృష్ణారెడ్డి (నరసాపురం.), ఎస్.సుభాషణమ్మ (ఎల్ఆర్‌పల్లి), కె.రేవతి (మహిమలూరు), పి.ప్రమీల(వెంకట్రావుపల్లి), జి.నాగేశ్వరరావు (అప్పారావుపాళెం)లను మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈవోలు అనంతలక్ష్మి, చలపతి, వెంగంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు చేతులమీదుగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయఅవార్డులు అందజేశారు. ఈసందర్భంగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ సమాజంలో ఉన్నతమైన, గురుతరమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఈ వృత్తిలో కొనసాగే ఉపాధ్యాయులు ఎందరెందరో విద్యార్థులను తీర్చిదిద్ది భావిభారతపౌరులుగా తీర్చిదిద్దుతుంటారని, వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పిస్తుంటారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంటే సమాజంలోని అందరికీ గౌరవం ఉంటుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించారు. మండలంలో తనవంతుగా పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపిపి పేర్కొన్నారు. ఏదేని పాఠశాలల్లో 50వేలరూపాయ లలోపు నిధులతో పరిష్కారమయ్యే సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు అనంతలక్ష్మి, చలపతి, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు కలిశెట్టి రవీంద్రకుమార్, వెలిశెట్టి నారాయణరావు (రిటైర్డ్ టీచర్), పార్లపల్లి సుధాకరరావు, మోహన్‌రావు, రొట్టే వెంకటేశ్వర్లు, ఎం.పెంచలరెడ్డి తదితరులు ప్రసంగించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

- కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి నియామకం
- ఎమ్మెల్యే నివాసంలో బెజవాడ అభిమానుల సంబరాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా విడవలూరు మండలానికి చెందిన బెజవాడ వంశీకృష్ణారెడ్డి నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా నియమితులైన సందర్భంగా నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బెజవాడ వంశీ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డికి ఎఎంసి పదవి వరించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి చేరుకున్న విడవలూరు మండల టీడీపీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి పడ్డ కష్టం పార్టీ గుర్తించిందన్నారు. కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా రైతులతో మమేకమై వారికి అండగా వుండాలని ఎఎంసి



వంశీరెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హితవు పలికారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృషి ఫలితంగానే తనకు ఎఎంసి పదవి వరించిందని నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశించినట్లు పదవికి వన్నె తెస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఎఎంసి ఛైర్మెన్ బెజవాడ వంశీ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అభినందనలు తెలిపిన కోవూరు నియోజకవర్గ కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

### జిల్లాఉత్తమ ఉపాధ్యాయఅవార్డు పొందిన డాక్టర్ ప్రసాద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చందా రమేష్ శుక్రవారం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించారు. విధులపట్ల అంకితభావం, సిబద్ధత, సమయపాలన కలిగి విద్యార్థుల, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్న రమేష్ ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై నెల్లూరులో జరిగిన ప్రత్యేక గురుపూజోత్సవ కార్యక్రమంలో అవార్డును స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సమగ్రశిక్ష ఏపిసి తదితరుల చేతులమీదుగా రమేష్ ఈ అవార్డును అందుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా ఉత్తమ అవార్డు సాధించిన రమేష్‌ను ఆపాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, సహచర ఉపాధ్యాయులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు ఆయనను అభినందించారు.



### అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్, మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయదినోత్సవం (గురుపూజోత్సవం)ను ఆయా కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను నిర్వహించారు. సుందర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీటీచర్ పి.రాధ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనను గురించి, గురుపూజోత్సవం గురించి రాధ చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా అందరికీ చాక్లెట్లు పంచిపెట్టారు. పట్టణంలోని, మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు.



### ఆత్మకూరులో డివిజన్ గిరిజన సమస్యల పరిష్కారవేదిక నేడే : ఇన్‌చార్జ్ తహశిల్దారు స్వరూప్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శనివారం ప్రత్యేకంగా డివిజనల్ స్థాయి గిరిజనుల సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక ఫిర్యాదు దినోత్సవం నిర్వహిస్తామని స్థానిక డి.టి, ఇన్‌చార్జ్ తహశిల్దారు డి.స్వరూప్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ, గిరిజనసంక్షేమ శాఖ సూచనలతో డివిజన్ స్థాయిలో ఈ సదస్సు నిర్వహిస్తామని, స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో జరుగుతుందని స్వరూప్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిరిజన కుటుంబాలు తమ భూములు, ఇతర రెవెన్యూసంబంధ సమస్యలుంటే వాటికి సంబంధించిన పత్రాలతో హాజరై తమ సమస్యలను వివరిస్తే నిర్దిష్ట సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్వరూప్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ స్వరూప్ కోరారు.



## కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న టీడీపీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కన్నీళ్లు తుడిచే పార్టీ అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో తెలుగుదేశం కేంద్ర కార్యాలయం పంపిన 5లక్షల రూపాయల చెక్కును రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పి తిరుపతి కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడు తిరుపతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను ఆదుకునే పార్టీగా తెలుగుదేశం పార్టీని అభివర్ణించారు.



# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి సెక్షన్ గురువును ఆ సెక్షన్ విద్యార్థులు ఘనంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి రకరకాల పండ్లతో గౌరవంగా పూజించారు. పాఠశాలల్లో ఉన్న అన్ని తరగతిలో వారు ప్రతి ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు అందరి అందరూ కలిసి కరస్పాండెంట్, భారత విద్యా శిరోమణి అయ్యలరెడ్డిని ఉన్నత అభిమానంతో ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి ఆయమ్మను సన్మానించడం విశేషం. అలాగే ప్రతి రోజు విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తున్న వ్యాన్ డ్రైవర్ ప్రేమ్చంద్ కూడా సన్మానించడం గొప్ప విశేషం. విద్యాభివృద్ధికి సహకరించే నేర్పించే సహాయపడే ప్రతి ఒక్కరిని గౌరవించి సర్వేపల్లి రాధాకృష్ణ విద్య ఆశయ సాధనకు జీవం పోసిన సర్వేపల్లి గొప్ప తనాన్ని శ్రీ సాయి పాఠశాల విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఒక సాధారణ కుటుంబంలో చిన్న ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి భారతదేశ ప్రథమ పౌరుడుగా రెండుసార్లు రాష్ట్రపతి స్థానాన్ని అలంకరించారని కరస్పాండెంట్ అయ్యలరెడ్డి వివరించారు. విద్యార్థులు అందరూ మంచి చదువుతో ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు ఒక మనిషి జీవితాన్నే మార్చగలదు ఉన్నత స్థితిలో ఉంచకలిగినది విద్య, అవిద్యను ఈ ప్రపంచంలో ఎవ్వరు దొంగిలించలేనిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరేశ్వరుని సన్నిధిలో ప్రదోష కాల పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉప ఆలయం అయిన శ్రీ మీనాక్షిసమేత శ్రీసుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు త్రయోదశి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు ప్రదోష కాల పూజ, శ్రీ సుందరేశ్వర స్వామి వారికి, నందీశ్వరునికి అభిషేకాలు వేదపండితులు, అర్చకులచే అత్యంత వైభవంగా జరిగాయి. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి అభిషేకమును తిలకించడం జరిగి అనంతరం స్వామి వారి పంచామృతం, పులిహోర ప్రసాదంగా స్వీకరించుట జరిగింది. తదుపరి సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం 6.30 గంటలకు సంధ్యామేళం రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు, 8 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయని ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపినారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు

# శ్రీలతకు అవార్డు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరులో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సోమశిల హిల్ కాలనీ లో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నీరు కట్టు శ్రీలత ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు నీరు కట్టు శ్రీలతను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు శ్రీలతను ఎంఈఓ-1 పద్మనాభం, ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మండలంలోని ఉపాధ్యాయులు అభినందించారు.

## రంగనాథుని పవిత్రోత్సవాల ఐదవ రోజు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు సందర్భంగా 5వ రోజు శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నిత్యహోమాలు, 11.30 గంటలకు తీర్థప్రసాద వినియోగం నిర్వహించడం జరిగినది. సాయంత్రం 5.30 గంటలకు గోపురోత్సవం రాత్రి 9 గంటలకు హోమాలు, తీర్థప్రసాదాలు వినియోగం నిర్వహించడం జరిగింది. ఉభయకర్తలుగా 'కార్యనిర్వహణాధికారి, ఆరణి కందప్ప మేస్త్రి సత్రం, నెల్లూరు' వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొనడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

## జిల్లాలో మండలవైసీపీ నాయకులకు పదవులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం వైసీపీ నాయకులకు జిల్లాలో ఐదు మందికిపదవులను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ జిల్లా కార్యదర్శిగా బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీరైతు విభాగ ప్రధాన కార్యదర్శి అక్కల రెడ్డి అంకిరెడ్డి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం సెక్రటరీగా పెయ్యల సంపూర్ణమ్మ, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సెక్రటరీగా కాలువ నరసింహులు, నెల్లూరు జిల్లా వాలంటరీ విభాగం జనరల్ సెక్రెటరీగా పాలెం మధు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన నాయకులకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిజీ వేముల పిచ్చిరెడ్డి అభినందించారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు కేకును కట్ చేసి అభిమానులకు వచ్చి పెట్టారు. మహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని గురించి అభిమానులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప అన్నదాన కార్యక్రమం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని నడిమూరు నందు వేంచేసి ఉన్న శ్రీ గణనాథుని సన్నిధిలో గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గణేశుని భక్త బృందం యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు స్వామి వారిని దర్శించుకుని కాయా కర్పూరం చెల్లించారు. ఇక్కడ వేంచేసి యున్న గణనాథుడు గత వారం రోజులుగా పూజలందుకొని నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నట్లు భక్త బృందం తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రెండవ పంటకు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలని జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదవ తేదీన నెల్లూరు జిల్లా కేంద్రంగా గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రైతులకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ప్రదర్శనతో పాటు రాయబారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతులందరూ భారీగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కమిటీ గడ్డం అంకయ్యతోపాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు ఎస్ఐకి తెలుగు యువత సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం తెలుగు యువత ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తుకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కే.ప్రసాద్ రెడ్డికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. మండల తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి నేతృత్వం వహించారు. ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేసినట్లు తెలుగు యువత అధ్యక్షులు పేర్కొన్నారు. ఆయనతోపాటు సాగునీటి సంఘం అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ జనరల్ సెక్రెటరీ పేట మహేష్, మండల పార్టీ కార్యదర్శి మురళీ, పార్టీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటరమణయ్య, మధు, శేఖర్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు మునిరెడ్డి ఎస్ఐతో శాంతి భద్రతల పట్ల అదేవిధంగా నేరాలు అరికట్టడం లాంటి అంశాల పైన క్షేత్రస్థాయిలో చర్చించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు సుపరి పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోండి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ తెగలవారికి ఒక మంచి అవకాశం కల్పిస్తూ జీవోను జారీ చేసిందని కావలి మండల తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. షెడ్యూల్ తెగలు వారు భూ సమస్యలు, రెవిన్యూ పరమైన సమస్యలు అధికారులకు విన్నవించేందుకు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వారికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా పర్యటనలో భాగంగా మహిళ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి గిరిజనులు భూ సమస్యల ను పెద్ద ఎత్తున వారి దృష్టికి తీసుకువెళ్లినందున ఈ సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి కావలి మండలంలో ఉండే షెడ్యూల్ తెగలవారు ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై..

# విజిలెన్స్ విచారణ జరగాలి : ప్రజా సంఘాలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని స్థానిక రంగు రోడ్డుకి దగ్గరలో ఇటీవల కాలంలో సత్యాస్ షాపింగ్ మాల్ను నిర్మించారు. అయితే ఈ భవన యజమాని సరైన అనుమతులు లేకుండా బహుళ అంతస్తు నిర్మించారు. ఈ నిర్మాణంలో కొన్ని అవకతవకలు ఉన్నప్పటికీ కూడా ఈ ప్రదేశంలో ఎక్కువగా ప్రజల రద్దీ వాహనాలు రాకపోకలు ఉంటాయి. పట్టణంలో ట్రంకు రోడ్లో విద్యుత్ శాఖ వారు ఆ భవనానికి ట్రంకు రోడ్డుకి అతి సమీపంలో ట్రాన్స్‌ఫారం నిర్మాణాన్ని ఏర్పాటు చేయుచున్నారు. అనుమతులు లేకపోయినప్పటికీ విద్యుత్ శాఖకు భవన యజమాని లక్షల్లో వారిద్దరి మధ్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు విశ్వసినీయ సమాచారం. విద్యుత్ శాఖ టౌన్ టు పరిధిలో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్ నాగార్జున దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ప్రజలు అనుకుంటున్నట్లు సమాచారం. అంత పెద్ద షాపింగ్ మాల్‌లో పార్కింగ్ లేదు, డివియేషన్ లేదు, ఫైర్ లేదు ఇన్ని అనుమతులు లేకపోయినప్పటికీ కూడా ఈ విద్యుత్‌శాఖ అధికారులు ఎందుకని ఇంతటి ప్రేమను ఈ భవనం పైన చూపిస్తున్నారు. ప్రజలకు అర్థం కాని ప్రశ్న అలాగే దాని ప్రక్కనే 10అడుగుల రోడ్డు మాత్రమే ఉన్నది. ఈ దారిలో నిత్యం లారీల లోడు అన్లోడ్లు







చేస్తుంటారు. ఈ ట్రాన్స్‌ఫారంకు ఏదైనా భారీ వాహనం తగిలితే జరిగే ప్రమాదానికి కారకులు ఎవరు అనేది ప్రశ్న.. ఈ విషయంపై సూర్య ప్రతినిధి విద్యుత్ శాఖ సీనియర్ ఇంజనీర్‌ను విజయానందంను వివరణ కోరగా ఆ ట్రాన్స్‌ఫారంను పరిశీలించి అన్ని అనుమతులు సరిగా ఉంటేనే వాటిని నిర్మిస్తామని అధికారులతో మాట్లాడతానని చెప్పడం జరిగింది. అయితే రాత్రికి రాత్రే టౌన్ టు ఏఈ ఆధ్వర్యంలో ఆ ట్రాన్స్‌ఫారం నిర్మించి భవన నిర్మాణం యజమాని దగ్గర విద్యుత్ శాఖ ఏఈ మార్కులు కొట్టేయాలని సమాచారం. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంలు ప్రభుత్వ స్థలాల్లోనే నిర్మిస్తున్నారు. కానీ భవన యజమానులు బహుళ అంతస్తులు నిర్మించి ట్రాన్స్‌ఫారం మాత్రం ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్నారు.

వీటిపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపించి లక్షల్లో జరిగిన లావాదేవులపై నిగ్గు తేల్చాల్సిన అవసరత ఎంతైనా ఉందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ప్రజలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## రాజరాజేశ్వరమ్మ సన్నిధిలో రాహుకాల పూజ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట లో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం విశేషంగా రాహుకాల ఉద్యాపన పూజలో 68మంది పాల్గొని అమ్మవారికి చీర జాకెట్టు, 108 నిమ్మ కాయల మాలలు సమర్పించారు. రాహుకాల దీపాలు చేసిన శ్రీ అమ్మవారిని దర్శించుకొని ఉచిత ప్రసాద వినియోగ బెల్లంపొంగలి స్వీకరించుట జరిగింది. ప్రతి శుక్రవారం భక్తుల విరాళాల ద్వారా దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం జరుగుచున్నది. ఈ శుక్రవారం రెండువేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్రమంను భక్తులు ఇచ్చిన విరాళములు ద్వారా నిర్వ హించుట జరిగింది. ఇదేవిధంగా ప్రతిశుక్రవారం జరగు అన్నదాన కార్యక్రమంకు భక్తులు విరాళాలు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కోరారు.

## వీఎస్‌యూలో రాధాకృష్ణన్ జయంతి వేడుకలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మెరైన్ బయాలజీ విభాగంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత ఆయన మాట్లాడుతూ.. రాధాకృష్ణన్ గొప్ప తాత్వికవేత్త, విద్యావేత్త. ఆయన చేసిన సేవలు దేశానికి గర్వకారణం. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుని స్థానాన్నే గౌరవంగా భావించారు. నేటితరం ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ,రాష్ట్రంలో తొలిసారిగా చెన్నైలోని (ఎన్ఐఓటీ)తో మెరైన్ బయాలజీ విభాగం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు, ఆర్థిక సహకారం, ఫెలోషిప్ అవకాశాలు అందించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా. ఎం.హనుమా రెడ్డి, డా. వెంకట్రాయులు, డా. వీరా రెడ్డి, సైన్స్ డీన్ డా. సుజయ్ కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఆచార్య విజయ పర్యవేక్షణలో, ఆచార్య సురేష్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎస్‌కె. పర్వేజ్‌కి వైవా–ఓసి జరిపి పిహెచ్డీ ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## కావలిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం కావ్య మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నా మంటే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క స్ఫూర్తిని తెలిపారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించి రాష్ట్రపతి ఉపరాష్ట్ర పదవులు కూడా పొందారు. 1962 నుండి ఆయన జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం జరుపుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు లక్షలాదిమంది జీవితాలను తీర్చిదిద్దగలరని చెడిపోయే వ్యక్తిని సక్రమ మార్గంలో నడిపించేది గురువేనని అందుకే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదని తెలిపారు. రాబోయే రోజుల్లో విధానంలో మరిన్ని మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుందని వారు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. వాటికి అయ్యే ఖర్చు తానే భరించేందుకు సిద్ధమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, వెంకట సుబ్బయ్య కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య ఎంపీడీవో శ్రీదేవి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పొట్లూరు శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, టీచర్స్ యూనియన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధిలో ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ములాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో ఉదయం శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, సాయంత్రం స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకను ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు.